ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 24.02.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు భోపాల్‌లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (GIS)ను ప్రారంభించారు.
2. పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్ లోని భాగల్పూర్ లో విడుదల చేస్తారు.
3. 2025 ఆదాయపు పన్ను బిల్లును పరిశీలిస్తున్న లోకసభ ఎంపిక కమిటీ సమావేశం ఈ రోజు కొత్త ఢిల్లీలో జరుగుతోంది.
4. జర్మనీ జాతీయ ఎన్నికలలో ప్రతిపక్ష క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ పార్టీ , క్రిస్టియన్ సోషల్ యూనియన్ పార్టీ ఆధిక్యాన్ని సాధించాయి.

------------------

**PM- BHOPAL (EARLY)**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు భోపాల్‌లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (GIS)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం మన దేశ వృద్ధిపై అపారమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తోందని అన్నారు. సామాన్య ప్రజలు, ఆర్థిక నిపుణులు, ప్రపంచ సంస్థలు, ఇతర దేశాలు మన దేశంపై అధిక అంచనాలతో ఎదురుచూస్తున్నారని నరేంద్రమోదీ అన్నారు. ఇటీవల ప్రపంచంలో మన దేశం గురించి చెబుతున్న విషయాల వల్ల పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరుగుతోందని అన్నారు. రాబోయే సంవత్సరాల్లో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రపంచ బ్యాంకు ఇటీవల వెల్లడించిందని నరేంద్రమోదీ అన్నారు.

**సౌండ్ బైట్ ... మోదీ**

అంతేకాకుండా వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి సంస్థ భారతదేశాన్ని సౌరశక్తిలో సూపర్ పవర్‌గా గుర్తించిందని నరేంద్రమోదీ చెబుతూ...

**సౌండ్ బైట్ ... మోదీ**

కాగా, Kaliyasot Dam సమీపంలో కొత్తగా నిర్మించిన టెంట్ సిటీ లో జరుగుతున్న ఈ సదస్సుకు ప్రపంచంలో వివిధ ప్రాంతాలకు చెందిన వందలాది మంది హాజరయ్యారు. ఫార్మా, వైద్య పరికరాలు, రవాణా లాజిస్టిక్స్, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి పర్యాటకం, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు చెందిన శాఖాపరమైన చర్చల కోసం ఈ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో అభివృద్ధి చెందుతున్న దేశాలు, లాటిన్ అమెరికా, కరేబియాన్ దేశాలకు వేరుగా సదస్సులు

జరుగుతాయి. ఇక్కడ మూడు ప్రదర్శనలు అంటే ఆటో షో, టెక్స్ టైల్ ఫ్యాషన్ ఎక్స్ పో "One District-One Product" (ODOP) Village అనే ప్రదర్శనలు జరుగుతాయి.

**NSD**

------------------------

**REV. MODI - PM KISAN**

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్ లోని భాగల్పూర్ లో విడుదల చేస్తారు. దేశ వ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికి పైగా రైతులు 21 వేల 500 కోట్ల రూపాయల సహాయాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ కింద అందుకోనున్నారు. దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాల్లో ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండున్నర కోట్ల మంది రైతులు ప్రత్యక్షంగా లేదా దృశ్య మాధ్యమం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ కార్యక్రమం వివరాలు తెలియచేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి అవగాహన కలిగించేందుకు ఈరోజును కిసాన్ సమ్మాన్ సమారోహ్ పేరిట జరుపుకుంటారని చెప్పారు. ఇంత వరకు పిఎం కిసాన్ పథకం కింద దేశంలో 11 కోట్ల రైతు కుటుంబాలకు 3 లక్షల 46 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేశారని మంత్రి చెప్పారు. కాగా, రేపు అస్సాంలో నరేంద్ర మోడీ 2025 జుమోర్ వినాధిని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అస్సాంలో తేయాకు పరిశ్రమ 200 సంవత్సరాలు పూర్తి చేసుకుని అక్కడ పారిశ్రామికీకరణ ప్రారంభమైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రేపు ప్రధానమంత్రి గౌహతిలో అస్సాం 2.0 ఇన్వెస్ట్మెంట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ సదస్సును ప్రారంభిస్తారు.

**NSD**

---------------------------

## PM-KISAN SAMMAN NIDHI ANNIVERSARY

దేశంలో రైతులకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతులకు అభినందనలు తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు దాదాపు 3.5 లక్షల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేసినట్లు నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. ఇందువల్ల దేశంలో రైతులకు గౌరవం, సంక్షేమం కలిగి కొత్త బలాన్ని ఇస్తోందని ఆయన అన్నారు. గత పదేళ్లలో, తమ ప్రభుత్వం చేసిన కృషి కారణంగా, దేశంలో వ్యవసాయ రంగం వేగంగా అభివృద్ధి చెందిందని ప్రధానమంత్రి అన్నారు. లక్షలాది మంది చిన్న రైతులకు అందిస్తున్న ఆర్థిక సహాయం కారణంగా, ఇప్పుడు వారికి మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దీనితో పాటు, వ్యవసాయ ఖర్చు తగ్గిందని , వారి ఆదాయం కూడా పెరిగిందని నరేంద్రమోదీ అన్నారు.

NSD

-------------------------

## LS-INCOME TAX BILL COMMITTEE

ఆదాయపు పన్ను బిల్లు 2025 ను పరిశీలిస్తున్న లోక్‌సభ ఎంపిక

కమిటీ సమావేశం న్యూఢిల్లీలో ఇప్పుడు జరుగుతోంది. 31 మంది సభ్యుల కమిటీకి బిజెపి ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వం వహిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజు నాటికి ఈ కమిటీ తన నివేదికను సభకు సమర్పిస్తుంది. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించి ఏకీకృతం చేయడం, లక్ష్యంగా ఆదాయపు పన్ను బిల్లు 2025 ను తీసుకొచ్చారు. ఈనెల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల మొదటి సమావేశాల్లో ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ ముసాయిదా చట్టాన్ని సెలెక్ట్ కమిటీకి పంపింది.

NSD

-------------------------

**REV. GERMANY ELECTIONS**

జర్మనీ జాతీయ ఎన్నికలలో ప్రతిపక్ష సంప్రదాయవాద క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ పార్టీ , క్రిస్టియన్ సోషల్ యూనియన్ (CSU) పార్టీ ఆధిక్యాన్ని సాధించాయి. CDU నాయకుడు ఫ్రెడరిక్ మెర్జ్ తదుపరి ఛాన్సలర్ కావడానికి మార్గం సుగమం అయింది. మరోవైపు, తీవ్రవాద ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ పార్టీ రెండవ స్థానంలో ఉంది. జర్మనీలో జాతీయ ఎన్నికలు నిన్న ముగిశాయి. జర్మన్ ఆర్థిక వ్యవస్థ రెండు సంవత్సరాలుగా స్తబ్దతను చవిచూసిన నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ పరిస్థితి కొన్ని ముఖ్యమైన సమస్యలలో ఒకటి. వలసదారులు ఇటీవల దేశంలో చేసిన దాడులు కూడా ఒక సమస్యగా ఉంది. ఈ ఫలితాల పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. కాగా, అమెరికా

మాదిరిగానే, జర్మనీ ప్రజలు కూడా చాలా సంవత్సరాలుగా అయోమయ ఎజెండాతో, ముఖ్యంగా ఇంధనం, వలసల సమస్యలపై విసిగిపోయారని ట్రంప్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కూడా ఫ్రెడరిక్ మెర్జ్ విజయం పట్ల అభినందనలు తెలిపారు, ఫ్రాన్స్-జర్మనీ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి, ఏకీకృత ఐరోపా సాధన కోసం కలిసి పనిచేయడానికి తాను ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని మ్యాక్రాన్ అన్నారు. కాగా, UK ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ కూడా మెర్జ్ , CDU/CSU ల విజయాన్ని అభినందించారు, ఇప్పటికే ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన సంబంధాన్ని మరింతగా పెంచుకోవడానికి, ఉభయ దేశాల వృద్ధిని సాధించడానికి మెర్జ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని కూడా కీర్ స్మార్టర్ అన్నారు.

**NSD**

-------------------------

## AMERICAN AIRLINES - DIVERTED

న్యూయార్క్ నుండి ఢిల్లీకి వస్తున్న అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని నిన్న సాయంత్రం 'బాంబు బెదిరింపు' కారణంగా ఇటలీలోని రోమ్‌కు మళ్లించారు. బోయింగ్ 787-9 విమానంలో 199 మంది ప్రయాణికులు , 15 మంది సిబ్బంది ఉన్నారు. ఈ అనుమానిత బాంబు బెదిరింపుతో భారత కాలమానం ప్రకారం రాత్రి 10 గంటల ప్రాంతంలో రోమ్‌లోని లియోనార్డో డా విన్సీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం

సురక్షితంగా దిగింది. అధికారులు విమానాన్ని తనిఖీ చేసి ఎటువంటి బాంబు లేదని కనుగొన్నాక తిరిగి బయలుదేరడానికి అనుమతి ఇచ్చారు.

**NSD**

---------------------

**KERALA- TRIBAL KILLED:**

కేరళలో నిన్న కన్నూర్ జిల్లాలోని అరలం ఫామ్‌లో ఒక వృద్ధ గిరిజన జంటను అడవి ఏనుగు తొక్కి చంపింది. జీడిపప్పు సేకరించి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనకు నిరసనగా స్థానికులు మృతదేహాలను అక్కడి నుండి తొలగించడానికి అనుమతించలేదు. అనంతరం, అర్ధరాత్రి సమయంలో మృతదేహాలను పరియారం మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న అడవి జంతువుల దాడి సంఘటనలకు నిరసనగా యుడిఎఫ్, బిజెపి ఈ రోజు అరలం పంచాయతీలో నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. ఈ అంశంపై చర్చించడానికి అఖిలపక్ష సమావేశం కూడా ఏర్పాటు చేశారు.

NSD

-------------------------

**CRICKET:**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా నిన్న దుబాయ్ లో జరిగిన మ్యాచ్లో భారత్, పాకిస్తాన్ ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ గెలిచి ముందు బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 50 ఓవర్లలో 241 పరుగులు చేయగా, భారత జట్టు కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసి విజయ లక్ష్యాన్ని అధిగమించింది. విరాట్ కోహ్లి 111 బంతుల్లో 100 పరుగులు చేశారు. కోహ్లీ వన్డేల్లో 51వ సెంచరీ సాధించగా, పాకిస్థాన్ పై నాలుగో సారి శతకం చేశారు.

NSD

----------------------

**TRIPTI MP-I 24.02.2025**

**REV. MODI - PM KISAN**

Prime Minister Narendra Modi will release the 19th installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme from Bhagalpur in Bihar today. The Prime Minister installment will be released to 9.8 crore beneficiary farmers via Direct Benefit Transfer. More than 22 thousand 700 crore rupees assistance will be directly released to the bank accounts of beneficiaries of the scheme. The Prime Minister will also inaugurate and dedicate various development projects in Bihar and address a public meeting at Airport Ground in Bhagalpur in the afternoon. More from our correspondent :

**[V/C - Dharmendra ]**

***Prime Minister will also interact with farmers during his address at Bhagalpur. Several farmers related schemes will also be inaugurated on the occasion. Prime Minister Modi will inaugurate a Centre for Excellence for breeding of indigenous varieties of livestock under Gokul Mission at Motihari. He will also dedicate a milk processing unit at Barauni in Bihar. Prime Minister will also dedicate a newly doubled rail section of Nawada -***

***Warisaliganj-Tilaiya. Dharmendra Kumar Rai Akashvani News, Bhagalpur.***

The PM-KISAN scheme provides six thousand rupees annually to landholding farmers in three equal installments. Programmes will also be organized in 731 Krishi Vigyan Kendras across the country with nearly two and a half crore farmers joining the programme physically or virtually.

Sharing the details of the programme, Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chauhan said, the day will be celebrated as Kisan Samman Samaroh to create awareness about the schemes of the central and state governments. He said, more than 3.46 lakh crore rupees have been disbursed so far to more than 11 crore farmer families in the country under the PM-KISAN scheme.

**<><><<>>DHARMENDRA/PATNA/MAIL/CB/ 0702**

## KERALA- TRIBAL KILLED:

In Kerala, in yet another continuing saga of human-animal conflict in the state, an elderly tribal couple was trampled to death by a wild elephant at Aralam Farm in Kannur district yesterday. The mishap took place when the couple were returning after collecting cashewnuts. Protesting locals initially did not allow the bodies to be removed from the spot. However, the bodies were shifted to Pariyaram Medical College around midnight. The UDF and the BJP have called for a hartal in the Aralam Panchayat today in protest against the increasing incidents of human animal conflict in the region. An all-party meeting has also been convened to discuss the issue.

**TRIPTI MP-II 24.02.2025**

**REV. GERMANY ELECTIONS**

**In Germany, opposition conservatives Christian Democratic Union (CDU) and Christian Social Union (CSU) parties have made winning lead in the national elections**, paving the way for their leader Friedrich Merz to be the next chancellor. On the other hand, far-right Alternative for Germany (AfD) is showing their best ever result by leading on the second place. National Elections in Germany concluded yesterday

with some core issues influencing the voters. Some of the key issues include state of the German economy, which has witnessed a stagnation in the past couple of years. The recent attacks committed by migrants has also brought the issue of migration.

**United States President Donald Trump has reacted to the election trends. In a social media post, Mr Trump said that much like the USA, the people of Germany got tired of the no common sense agenda, especially on energy and immigration, that has prevailed for so many years.** French President Emmanuel Macron has also congratulated Friedrich Merz on his election victory, expressing his enthusiasm for strengthening France-Germany relations and working together towards a unified Europe. UK Prime Minister Keir Starmer also congratulated Merz and the CDU/CSU, saying that he looks forward to working with the new government to deepen the already strong relationship and deliver growth for both countries.

<<<>>> **CHIRAG/NET/0746**

**MN DP-II 24.02.2025**

**AMERICAN AIRLINES - DIVERTED**

An American Airlines flight from New York to Delhi was diverted to Rome, Italy, last evening following a 'suspected bomb threat'. The Boeing 787-9 aircraft was carrying 199 passengers and 15 crew members.

The aircraft landed safely at Leonardo da Vinci International Airport in Rome around 10 PM, IST and law enforcement authorities inspected and cleared the aircraft to re-depart.

As per Delhi airport protocol, an inspection was required before landing in Delhi.

**<><><> VISHNU/PTI/1012 HRS**

**MN DP-I 24.02.2025**

**PM-KISAN SAMMAN NIDHI ANNIVERSARY**

Prime Minister Narendra Modi congratulated all the farmers across the nation on the sixth anniversary of the PM Kisan Samman Nidhi Yojana, a landmark initiative dedicated to supporting and uplifting the farmers of India. In a social media post, Mr Modi expressed satisfaction that so far about 3.5 lakh crore rupees has reached the accounts of farmers under the scheme. He said, this effort is giving respect, prosperity and new strength

to the farmers of the country. The Prime Minister said, in the last ten years, due to the efforts of his government, the agriculture sector in the country has developed rapidly. He said, due to the financial help being provided to millions of the small farmers, market has been accessible to them now. Mr Modi said, along with this, the cost of agriculture has reduced and their income has also increased.

In another post, the Prime Minister said, the nation is proud of its farmers. Sharing a thread on initiatives taken for farmer's walfare, Mr Modi said, government is committed to improve their lives.

**<><>ANUPAM/1116**

**MN DP-I 24.02.2025**

**PM- BHOPAL (EARLY)**

Prime Minister Narendra Modi has inaugurated the Global Investors Summit (GIS) in Bhopal today. Speaking at the event, the Prime Minister said that this is a historic moment for India, where the world is showing immense confidence in the country’s growth. He said that whether it is common people, economic experts, global institutions, or other nations, everyone has high expectations from India.

The Prime Minister noted that recent global comments further boost investor confidence. He said, the World Bank recently said that India will remain the world's fastest-growing economy in the coming years. Additionally, a UN organization on climate change recognized India as a superpower in solar energy, praising the country for delivering results while others only talk.

**<><><> Vishnu/1141 HRS**

**MN DP-I 24.02.2025**

**LS-INCOME TAX BILL COMMITTEE**

The meeting of Select Committee of Lok Sabha examining Income Tax Bill 2025 is underway in New Delhi. The 31 member panel is being headed by BJP MP Baijayant Panda. The Committee will submit its report by the first day of the monsoon session of Parliament.

The Income-Tax Bill 2025 aims at consolidating and amending the law relating to income tax. It was introduced in the Lok Sabha during the first-half of Budget session of Parliament this month. Later the draft law was refered to the Select Committee of the House.

**<><>ANUPAM/1152**